ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# అవకాశాలను సృష్టించుకోవడమే లక్ష్యం



శిక్షణలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

డెంకాడ, న్యూస్ టుడే: ఏపీ ఎంఎస్ ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, విజయనగరం గురజాడ జేఎన్ టీయూ సహకారంతో డెంకాడ మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ కమ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఏఐ, ఆధునిక వెబ్ టెక్నాలజీ తదితర అంశాలలో నైపుణ్యాలను అందించి ఉపాధి, సూక్ష్మ వ్యాపార అవకాశాలను సృష్టించుకోవడమే లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

Date : 24/02/2026 EditionName : ANDHRA PRADESH( VIZIANAGARAM )
PageNo :

సాక్షి

# 'లెండి'లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**డెంకాడ:** మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నారు. యువతను పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహించడం, ఏఐ(కృత్రిమ మేధ)పై అవగాహన కల్పించడం, భవిష్యత్‌లో దాని పాత్ర, ఆధునిక వెబ్ టెక్నాలజీలో ప్రాయోగిత నైపుణ్యం పెంపొందించడం, స్వయం ఉపాధి పొందడం, చిన్న పరిశ్రమల ద్వారా వ్యాపారాన్ని ప్రారంభించడం వంటి వాటిపై శిక్షణ ఇస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

# లెండిలో "ఎంటర్‌ప్రెన్యూర్షిప్-కమ్-స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రా విజయవంతంగా నిర్వహణ



**విజయనగరం ( భారత్ ఎక్స్ ప్రెస్ )** : ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జవహర్లల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ గురజాడ , విజయనగరం (జేఎన్‌టీయూ-జీవీ) సహకారంతో, వరల్డ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న రాంప్ (రైసింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ మీూవీజు పెర్ఫార్మన్స్ ) పథకం కింద "ఎంటర్‌ప్రెన్యూర్షిప్-కమ్-స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహించింది."వెబ్ విత్ ఏజెంటిక్ AI & Gen AI for Self-Employment అనే శీర్షికతో నిర్వహించిన ఈ కార్యక్రమం, అభ్యుదయ వ్యాపారవేత్తలు, విద్యార్థులు, యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ I, ఆధునిక వెబ్ టెక్నాలజీలలో ప్రాయోగిక నైపుణ్యాలను అందించి, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో స్వయం ఉపాధి మరియు సూక్ష్మ వ్యాపార అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూ-జీవీ, విజియానగరం అమలు చేయగా, ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించింది. ఈ బ్యాచ్‌కు ESDP-VZM-00023 అనే సంఖ్య కేటాయించబడింది. లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, వైజాగ్-విజయనగరం రోడ్ (NH-43), డెంకాడ, జొన్నాడ, ఆంధ్రప్రదేశ్ 535005లో ఈ కార్యక్రమం నిర్వహించ బడినట్లు లెండి వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్స్) డా. వి. అంజి రెడ్డి తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యాపార లక్ష్యాలతో కూడిన వెబ్ డెవలప్‌మెంట్ ప్రాథమికాలు, AI మరియు Gen AI సాధనాల వినియోగం ద్వారా కంటెంట్ సృష్టి, ఆటోమేషన్, డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ సేవల అందజేత వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించబడింది. తక్కువ ప్రారంభ పెట్టుబడితో మీూవీజు వ్యాపారాలను ప్రారంభించి అభివృద్ధి చేసుకునే విధానాలను పాల్గొనేవారికి అవగాహన కల్పించారు.విజయనగరం మరియు పరిసర జిల్లాల నుండి విద్యార్థులు, నిరుద్యోగ యువత, అభివృద్ధి చెందుతున్న వ్యాపాం వేత్తలు, MSME భాగస్వాములు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Estd 1938
www.prabhanews.com Journalism first!

# లెండిలో ఎంటర్ ప్రెన్యూర్షిప్ కమ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



డెంకాడ,ఫిబ్రవరి23(ఆంధ్రప్రభ):ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ గురజాడ విజయనగరం సహకారంతో వరల్డ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఆర్ ఏ ఎం పి పథకం కింద ఎంటర్‌ప్రెన్యూర్షిప్-కమ్-స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ను నిర్వహించింది.వెబ్ విత్ ఏజెంట్ ఏ1,జెన్ ఏ1 సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అనే శీర్షికతో నిర్వహించిన ఈ కార్యక్రమం, అభ్యుదయ వ్యాపారవేత్తలు, విద్యార్థులు, యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక వెబ్ టెక్నాలజీలలో ప్రాయోగిక నైపుణ్యాలను అందించి, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో స్వయం ఉపాధి మరియు సూక్ష్మ వ్యాపార అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూ-విజయనగరం అమలు చేయగా, ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించింది. ఈ బ్యాచ్‌కు ఈ ఎస్ డి పి-వి జెడ్ ఎమ్-00023 అనే సంఖ్య కేటాయించబడింది.ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యాపార లక్ష్యాలతో కూడిన వెబ్ డెవలప్‌మెంట్ ప్రాథమికాలు, ఏ1 జెన్1 సాధనాల వినియోగం ద్వారా కంటెంట్ సృష్టి, ఆటోమేషన్, డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ సేవల అందజేత వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించబడింది. తక్కువ ప్రారంభ పెట్టుబడితో ఎంఎస్ ఎంఈ వ్యాపారాలను ప్రారంభించి అభివృద్ధి చేసుకునే విధానాలను

# లెండిలో ఇఎస్‌డిపి

ప్రజాశక్తి- డెంకాడ

జొన్నాడ వద్ద లెండి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం 'ఎంటర్‌ప్రెన్యూర్షిప్-కమ్-స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఇఎస్‌డిపి) విజయవంతంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, విజయనగరం జెఎన్‌టియు యూనివర్శిటీ సహకారంతో, వరల్డ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ర్యాంప్ పథకం కింద 'ఎంటర్‌ప్రెన్యూర్షిప్-కమ్-స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. వెబ్ విత్ ఏజెంటిక్ ఎఐ అండ్ జెన్ ఎఐ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అనే శీర్షికతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అభ్యుదయ వ్యాపారవేత్తలు, విద్యార్థులు, యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఎఐ, ఆధునిక వెబ్ టెక్నాలజీలలో ప్రాయోగిక నైపుణ్యాలను అందించి, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో స్వయం ఉపాధి, సూక్ష్మ వ్యాపార అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెండి ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అంజిరెడ్డి విద్యార్థులు, నిరుద్యోగ యువత, అభివృద్ధి చెందుతున్న వ్యాపారవేత్తలు, ఎంఎస్ఎంఇ భాగస్వాములు పాల్గొన్నారు.